మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

మహిళా సంఘాలకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జూలై 16: మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందిస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లయన్స్ భవన్‌లో మదర్ థెరిసా మండల సమాఖ్య అధ్యక్షురాలు అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన సమాఖ్య 15వ వార్షిక మహాసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మహిళలను కోటీశ్వరుల ను చేయాలనే సంకల్పంతో సీ ఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ మ హిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని మహిళలందరి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామనన్నారు. ఎల్లవేళలా అందుబాటు లో ఉంటామని, ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు.

అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘ సభ్యులకు రూ.20కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగన్న

కురవి(సీరోలు), జూలై 16: కులం పేరుతో దూషిస్తూ ఇంటిపైకి వెళ్లి భౌతికదాడికి ప్రయత్నించిన వ్యక్తులు, అదేవిధంగా దివ్యాంగుడిపై దాడి చేసిన వ్యక్తిపై చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సీరోలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన అడిగే నాగరాజు కుటుంబ సభ్యులు అధికార పార్టీలోని కొందరి అండతో అదే గ్రామానికి చెందిన మందడి రాజేశ్‌ను అసభ్య పదజాలంతో దూషిస్తూ, కర్రలు, గొడ్డలితో ఇంటిపైకి వచ్చి భౌతిక దాడికి ప్రయత్నించడం హేయమైన చర్య అన్నారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన దివ్యాంగుడు బెజ్జనబోయిన సైదులుపై ఉద్దేశపూర్వకంగా దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సీరోలు పోలీస్ స్టేషన్‌లో సంఘటనలు జరిగి సుమారు 10 రోజులు అయినా, బాధితులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. బాధితులకు తగు న్యాయం చేయాలని, లేకపోతే ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌కు వినతిపత్రం అందిస్తామన్నారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు స్పందించి ఘటనలకు సంబంధించి పూర్తి విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న అధికార రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులపై కేసులు పెడితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో బెజ్జనబోయిన సైదులు, మందడి రాజేశ్, సహదేవ కమలాకర్, లింగన్న, నరేశ్, మహేశ్, శ్రీకాంత్, సంపత్, రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి, జూలై 16: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలో సోమవారం రాత్రి జరిగింది. తూర్పుతండా వద్ద సూర్యాపేట రహదారిపై రెండు ద్విచక్రవాహనలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో కుమ్మరికుంట్లకు చెందిన పుల్లగూరి ఉమేశ్‌కు గాయాలవగా దవాఖానకు తరలించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ కాపురస్తులుగు శ్రీమతి కున్నోజ్ అనిత @ బానోతు అనిత., భర్త: లక్ష్మణ్, నివాసం: గ్రామము.నాజీతండా, మంగళవారిపేట, మండలం ఖానాపూర్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 860/2020, తేది: 27-01-2020 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేనిని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పైకంపనీ వారు తదుపరి చర్యలు గైకొనుయు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూల్ ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సర్వే నెం. 433/C/1, ప్లాట్ నెం. 18 లోని ఖాళీస్థల విస్తీర్ణం 120.83 చ.గ. లేదా 101.02 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: ప్లాట్‌నెం 17, పడమర: 30 ఫీట్ల ప్రహాజుర్ రోడ్డు, ఉత్తరం: 24 ఫీట్ల ప్రహాజుర్ రోడ్డు, దక్షిణం: ప్లాట్‌నెం 05.

తేది. 13-07-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MOHAMMED SHARUK KHAN** S/o **MOHAMMED PULATH KHAN** (New Name) Previously called **SHAKE SHARUF KHAN** S/o **POLATH KHAN SHAKE** (Old Name) Age: 26 yrs, Occ: Coolie & R/o H.No. 7-146, Vill: Ghanpur (M), Ghanpur (M) Mandal of Jayashankar District T.S., India Solemnly declare.

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

నిరుపేదలకు 'కల్యాణలక్ష్మి'తో ఆర్థిక భరోసా

- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్
- 127 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మహబూబాబాద్: లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్, జూలై 16: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేదల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి 99 మంది లబ్ధిదారులకు రూ.99,11,484 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా ఇవ్వమని, స్వచ్ఛందంగా సేద్యం చేసే రైతులు, కౌలు రైతులకు మాత్రమే వర్తింపజేస్తామన్నారు. డిప్యూటీ సీఎం నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తామన్నారు. అదేవిధంగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తూ, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు దసరా నుంచి పెంచిన పింఛన్ అందిస్తామని, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2500, కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇచ్చే ప్రక్రియను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సీపీఎం, యూత్ విభాగం నాయకులు పాల్గొన్నారు.

విజ్ఞాన నైపుణ్యాన్ని పెంచేది గ్రంథాలయం..

విద్యార్థులకు విజ్ఞాన నైపుణ్యాన్ని పెంపొందించేది గ్రంథాలయమని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవనం శంకుస్థాపనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భూమిపూజ నిర్వహించి, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలను వినియోగించుకొని సరికొత్త విషయాలు, మేధాశక్తిని పెంచుకోవాలన్నారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గణపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్లు హరిసింగ్, భూక్యా శ్రీను, శంతన్‌రామరాజు, నాయకులు పాల్గొన్నారు.

గూడూరులో చెక్కుల పంపిణీ

గూడూరు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మురళీనాయక్ మంగళశారం కల్యాణలక్ష్మి చెక్కులను అందించి మాట్లాడారు. మహిళా క్షేమం కోరే రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో మహిళలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, వారి అభివృద్ధికి పాటు పడుతామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీపీ చంద్రమౌళి, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కేసముద్రం: మండలంలోని కేసముద్రం స్టేషన్, తాళ్లపూసపల్లి గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శించారు. కేసముద్రం పట్టణ అధ్యక్షుడు రావుల మురళి తండ్రి సత్యనారాయణ సంవత్సరికంలో పాల్గొన్నారు. అదేవిధంగా మిత్తింటి రమేశ్ మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తాళ్లపూసపల్లికి చెందిన ఉడుగుల ఉప్పలయ్య, జనగాం రామాచారి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ బాలునాయక్ ఉన్నారు.

బంజారాల సంప్రదాయ పండుగ 'సీత్ల'

మహబూబాబాద్ రూరల్: 'సీత్లా భవానీ' బంజారాల సంప్రదాయ పండుగ అని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని సోమ్లాతండా జీపీ పరిధిలో నిర్వహించిన సీత్లా భవానీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండావాసులతో కలిసి సీత్లా మాతకు ప్రత్యేక పూజలు చేశారు. బాలా జీనాయక్, రాంచంద్రూనాయక్, సుజాత, పద్మబాయ్, సీతారామ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి మరియన్న

'ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు'

డోర్నకల్, జూలై 16: ఆయిల్‌పామ్ తోటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చిన జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. మంగళవారం మండలంలోని పెరుమాండ్ల సంకీస, చిల్కోడు, గొల్లచర్ల, గ్రామాల్లో ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పంట మార్పిడి చేసుకొని, ఆయిల్‌పామ్ సాగు చేసి ఎకరానికి రూ. లక్ష నికర ఆదాయం పొందవచ్చన్నారు. ఇందుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని, ఆయిల్‌పామ్ సాగు విస్తీరణం పెంచేందుకు ఈ నెల 14 నుంచి సెప్టెంబర్ 30 వరకు మెగా మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉద్యాన వన అధికారిణి అనితశ్రీ, రైతులు పాల్గొన్నారు.

మిల్లెట్స్ తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏపీడీ జయశ్రీ, డీపీఎం నళినీ నారాయణ

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

ఏపీడీ జయశ్రీ, డీపీఎం నళినీ నారాయణ

పెద్దవంగర, జూలై 16 : మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని, మహిళలు ధైర్యంగా ఉండాలంటే ఆర్థికంగా బలపడాలని ఏపీడీ జయశ్రీ, డీపీఎం నళినీ నారాయణ అన్నారు. మంగళవారం పెద్దవంగరలోని మహిళల మిల్లెట్స్ తయారీ కేంద్రాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. మహిళలు వ్యాపారవేత్తలుగా, స్వశక్తిగా ఎదగాలన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో నాబార్డు డీపీఎం చంద్రశేఖర్, ఏపీఎం రమణాచారి, సీసీలు జీ సుధాకర్, పద్మమ్మ, సుజాత, బీ సుధాకర్, మహిళలు ఝాన్సీ, కీర్తన, రమ, సునీత, రమాదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కౌన్సిలర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

డోర్నకల్, జూలై 16: పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని వార్డు కౌన్సిలర్ కందుల అరుణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి సుభాష్‌స్ట్రీట్‌లో 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' లో భాగంగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతోపాటు, విద్య అందిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గోర్బి, వాణి, నిర్మల, చాందీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిని నియమించాలి

గార్ల, జూలై 16: గార్ల సీహెచ్‌సీలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. సీహెచ్‌సీ వద్ద రీలే నిరాహార దీక్ష రెండో రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. రూ.5కోట్లతో 30 పడకల దవాఖాన నిర్మించినా వైద్యులు లేక రోగులు ప్రైవేట్ దవాఖానలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రభుత్వ వెంటనే స్పందించి వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న ఐద్వా సభ్యులు

హామీల అమలు కోసం దశలవారీ ఆందోళన

తొర్రూరు, జూలై 16: రాష్ట్రంలో ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని, హామీల అమలు కోసం దశలవారీ ఆందోళనకు సిద్ధం కావాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను మంగళవారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 22న మండల కేంద్రాలు, 29న కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ తెల్ల రేషన్‌కార్డు ఇవ్వాలని, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి రూ.10లక్షలు, పింఛన్లు పెంచి ఇవ్వాలన్నారు. 10 ఎకరాల్లోపు రైతులందరికీ రైతు భరోసా డబ్బులు బ్యాంకుల్లో జమ చేయాలని, కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు జీవనభృతి వెంటనే మంజూరు చేసి, భవన నిర్మాణ, ఇతర సంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన డిమాండ్లను పరిష్కరించకపోతే మండల, జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో తొర్రూరు సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి చింతా నవీన్, యాకయ్య, వెం కటయ్య, సోమన్న, రాములు, ప్రవీణ్, సురేశ్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

పథకం ప్రకారమే నాగరాజును హతమార్చినట్లు పోలీసుల నిర్ధారణ

కేసముద్రం, జూలై 16 : మండల కేంద్రంలోని పూలే సెంటర్ సమీపంలో ఈ నెల 14న జరిగిన హత్య కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, ఎస్సై వంశీధర్ తెలిపారు. కేసముద్రంలోని చైతన్యనగర్ కాలనీకి చెందిన వల్లందాసు నగేశ్, జిలుకర నాగరాజుకు కొంత కాలంగా వ్యక్తిగత గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో నాగరాజును ఎలాగైనా హతమార్చాలనే కుట్రతో నగేశ్ కొన్ని రోజుల నుంచి ప్రణాళికలు వేస్తూ అదును కోసం ఎదురు చూస్తున్నాడు. కాగా, నగేశ్ ఇంట్లో కుటుంబ సభ్యులు లేకపోవడం, ఈ నెల 14న నాగరాజు ఒంటరిగా కనిపించడంతో మద్యం తాగుదామని చెప్పి ఇంటికి తీసుకెళ్లాడు. ఇది నమ్మిన నాగరాజు నగేశ్‌తో కలిసి మందు తాగి, అన్నం తిన్నాడు. ఈ క్రమంలో నగేశ్ కర్రతో నాగరాజు మెడపై బలంగా కొట్టగా కిందపడిపోయాడు. అనంతరం గొంతుపై కాలుతో నొక్కి చంపి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. నాగరాజు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

కురవి బస్టాండ్‌లో సీసీ రోడ్డు నిర్మించాలి

బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

కురవి, జూలై 16: మండల కేంద్రంలోని బస్టాండ్ వర్షాలకు బురదమయంగా మారిందని, అధికారులు స్పం దించి సీసీరోడ్డు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు అన్నారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్‌ను ఆయన పరిశీలించి, నిరసన తెలిపి అనంతరం మాట్లాడారు. కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను అధికారులు అందుబాటులోకి తె చ్చారని, ఇటీవల కురిసిన వర్షానికి బురదమయంగా మారిందని, బస్సు లు కూరుకుపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్టాండ్‌లో శాశ్వతమైన అభివృద్ధి పను లు చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, శరత్, కార్తీక్, వినయ్, ప్రవీణ్, రవీందర్, అనిల్, ఉదయ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నీటి నిల్వపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

పెద్దవంగర, జూలై 16 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌హెచ్‌పీ హరిప్రియ, హెల్త్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని గంట్లకుంటలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. 'అమ్మబాట- అంగన్‌వాడీ బాట'లో పాల్గొని చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రాథమిక విద్యాబుద్ధులు నేర్పించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఈశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, ఇందిర పాల్గొన్నారు.

యువత ప్రలోభాలకు లోనుకావద్దు : సీఐ

యువతకు వాలీబాల్ కిట్లు అందిస్తున్న సీఐ బాబురావు

కొత్తగూడ, జూలై 16 : యువత అనవసర ప్రలోభాలకు లోనుకావద్దని, సమాజంలో ఉన్నతంగా జీవించాలని గూడూరు సీఐ బాబురావు అన్నారు. మంగళవారం మండలంలోని వేంపల్లి, కర్ణగండి గ్రామాలను ఆయన సందర్శించారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకొని యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తున్నదని, ప్రజలకు భరోసా కల్పిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు గురికావద్దని, మత్తు పదార్థాలైన గం జాయి, పొగాకు, గుడుంబా వంటి వాటికి దూరంగా ఉండి, ఉన్నత చదువులు చదివి ఉన్నతంగా జీవించాలన్నారు. గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు దిలీప్, రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

ఇనుగుర్తి, జూలై 16: తాటిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఇనుగుర్తికి చెందిన గీత కార్మికుడు వేముల చిన్నయాదగిరి(48)రోజువలే మంగళవారం ఉదయం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో జారి కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే 108 వాహనంలో మహబూబాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చిన్నయాదగిరి కాలు, ప్రక్కటెముకలు విరిగాయని వైద్యులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి మార్చాలి

ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ర్యాలీ

తొర్రూరు, జూలై 16: ముదిరాజ్‌లను 'బీసీ డీ' నుంచి 'బీసీ ఏ'లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మహాసభ మండల అధ్యక్షుడు కొత్తూరు రమేశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య, జిల్లా నాయకులు గుండా వెంకన్న, లింగాల పిచ్చయ్య, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు ఎస్ యాకన్న, పీ రాంచంద్రు, బీ ప్రభాకర్, కే వెంకన్న, కే ఉపేందర్, కే రమేశ్, సాంబయ్య, ఐలయ్య, సీ దశరథం, కే యాకయ్య, కే రమేశ్, కే ఉప్పలస్వామి, ఆర్ రాము, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: ముదిరాజ్‌లను 'బీసీ ఏ'లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సంజీవకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్య అభివృద్ధికి కోఆపరేటీవ్ ఫెడరేషన్ ఎన్నికలు నిర్వహించి, నూతన పాలకమండలి ఏర్పాటు చేయాలన్నారు. 50 ఏళ్లు నిండిన మత్స్య కార్మికులకు ఆసరా పింఛన్లు అందించాలని, ఉచిత చేపపిల్లల పంపిణీ కొనసాగించాలన్నారు. 75శాతం సబ్సిడీపై సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. సమావేశంలో సంఘ నాయకులు పంజా వెంకన్న, మంద వెంక న్న, నరేశ్, రామ్మూర్తి, శ్రీను, యాకయ్య, రమేశ్, లింగయ్య పాల్గొన్నారు.

నర్సింహులపేట: తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న ముదిరాజ్ నాయకులు

నిధులు కేటాయించాలి..

మహబూబాబాద్ రూరల్: ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల నాయకుడు వెంకన్న అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో డీడీ నాగ